క్లుప్తంగా

వైఎస్ షర్మిలకు స్వాగతం



తిరుమలగిరిలో వైఎస్ షర్మిలకు స్వాగతం పలుకుతున్న నాయకులు

తిరుమలగిరి : వైఎస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల శనివారం మహబూబాబాద్ జిల్లాకు వెళ్తుండగా తిరుమలగిరిలో ఆ పార్టీ నాయకులు స్థానిక తెలంగాణ చౌరస్తాలో ఆమెకు ఘన స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధులు ఏపూరి సోమన్న,ఎ పిట్ట రాంరెడ్డి, సురేందర్, రాము, సురేష్, పరమేష్, అంజయ్య, వెంకన్న, యాకన్న, అష్రఫ్ తదితరులు ఉన్నారు.

టీజేఎస్ ఆవిర్భావ దినోత్సవం



జెండా ఆవిష్కరిస్తున్న టీజేఎస్ నాయకులు

భానుపురి : వేలాది మంది త్యాగాలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో అవినీతి పాలకులకు చరమగీతం పాడాలని తెలంగాణ జన సమితి సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ కుంట్ల ధర్మార్జున్ పిలుపునిచ్చారు. శనివారం తెలంగాణ జనసమితి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సూర్యాపేటలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించి మాట్లాడారు. పార్టీ కార్యాలయంతో పాటు వివిధ వార్డుల్లో తెలంగాణ జన సమితి పతాకాలను రాష్ట్ర కమిటీ సభ్యుడు గట్ల రమాశంకర్, జిల్లా అధ్యక్షుడు మాంద్ర మల్లయ్యలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బంధన్ నాయక్, యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిరణ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు తంబాలపల్లి శ్రీనివాస్, చంద్రకాంత్, వీరేష్ నాయక్ పాల్గొన్నారు.

విగ్రహాన్ని తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న అన్నెపర్తి జ్ఞానసుందర్

నాగారం : పస్తాల గ్రామంలో దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు అన్నెపర్తి జ్ఞానసుందర్ డిమాండ్ చేశారు. పస్తాలలో వైఎస్సార్ విగ్రహాన్ని తొలగించిన స్థలాన్ని శనివారం పరిశీలించి మాట్లాడారు. పస్తాల గ్రామంలో 13 ఏళ్ల క్రితం గ్రామస్తులు వైఎస్సార్ విగ్రహాన్ని ప్రతిష్ఠించుకున్నారని అన్నారు. మహనేత విగ్రహాన్ని అధికార పార్టీకి చెందిన నాయకులు అర్ధరాత్రి గుట్టుచప్పుడు కాకుండా తొలగించడం హేయమైన చర్యని అన్నారు. తొలగించిన వైఎస్సార్ విగ్రహాన్ని అదేస్థానంలో ప్రతిష్ఠించాలని, వైఎస్సార్ విగ్రహాన్ని తొలగించిన వారిని గుర్తించి వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పుష్పరాజ్, బండగొర్ల కుమారస్వామి, ఎంపీటీసీ బండగొర్ల నరేష్, అంజయ్య, కండె అంజయ్య, ఈదప్ప, శ్రీను, బండగొర్ల మల్లయ్య, సతీష్, అనసూర్య, రెంటాల అనిత, ఈదమ్మ పాల్గొన్నారు.

కోమటిరెడ్డి, రమేష్‌రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న నాయకులు

సూర్యాపేట రూరల్ : మండలంలోని టేకుమట్ల వద్ద జాతీయ రహదారిపై ఫ్లై ఓవర్ ఏర్పాటుకు నిధులు కేటాయిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం జీఓ జారీ చేసింది. నిధుల మంజూరుకు చేసిన కృషిని హర్షిస్తూ శనివారం సూర్యాపేట పీఏసీఎస్ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గట్టు శ్రీనివాస్ గ్రామస్తులతో కలిసి టేకుమట్ల వద్ద ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చింత అలివేలు కేశాలు, ఉప సర్పంచ్ లక్ష్మీనారాయణ, వార్డు సభ్యులు దాసరి శ్రీను, దుర్గం విజయ్, బొర్రాజు నాగయ్య, నాయకులు స్వామి నాయుడు, దొంతిరెడ్డి సైదిరెడ్డి, ఆనంద్, లింగయ్య, యుగేందర్, ఎల్లయ్య పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ సాధిస్తాం

తిరుమలగిరి : పార్లమెంటు ద్వారా ఎస్సీ వర్గీకరణను సాధిస్తామని మహాజన సోషలిస్టు పార్టీ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ కందుకూరి సోమన్న తెలిపారు. శనివారం జలాల్‌పురం గ్రామంలో ఎంఎస్‌పీ నూతన గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణపై నిర్లక్ష్యం వహిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రాజకీయ గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కందుకూరి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు భిక్షపతి, ఉపాధ్యక్షుడు సుమన్, వెంకట్, నర్సన్న, నాగార్జున్, వెంకన్న పాల్గొన్నారు.

గ్రామీణ రహదారులకు వీడని గ్రహణం

- పలు గ్రామాల రహదారుల మరమ్మతులకు నిధులు మంజూరైనా ప్రారంభం కాని పనులు
- సకాలంలో బిల్లులు రావడంలేదని ముందుకు రాని కాంట్రాక్టర్లు
- మరికొన్ని గ్రామాలకు నిధుల మంజూరు కోసం ఎదురుచూపు



అధ్వానంగా ఉన్న కొత్తగూడెం రోడ్డు



తిమ్మాపురం-కోడూరు రోడ్డు ఇలా..

అర్వపల్లి : గ్రామీణ ప్రాంత రహదారులు అధ్వానంగా మారి రాకపోకలకు ప్రజలు అవస్థలు పడుతున్నారు. కొన్నేళ్లుగా రోడ్ల మరమ్మతులు చేపట్టకపోవడంతో గుంతలమయంగా మారాయి. కొన్ని రోడ్ల మరమ్మతుకు నిధులు మంజూరైనా టెండర్లకు కాంట్రాక్టర్లు ముందుకు రాక పనులు మొదలుకాని పరిస్థితి నెలకొంది. మరికొన్ని రహదారుల మరమ్మతులకు నిధులు సకాలంలో మంజూరు కావడంలేదు.

నిధులు మంజూరైనా నిష్ప్రయోజనం..

జాజిరెడ్డిగూడెం మండలంలోని అర్వపల్లి నుంచి కొత్తగూడెం వెళ్లే రోడ్డు బీటీ రెన్యూవల్‌కు రూ.71లక్షలు మంజూరయ్యాయి. ఈ పనులకు సంబంధించి ఇప్పటికే ఐదుసార్లు పంచాయతీరాజ్ అధికారులు టెండర్లను ఆహ్వానించారు. కానీ ఒక్కరంటే ఒక్క కాంట్రాక్టర్ కూడా టెండర్ వేయడానికి ముందుకు రాలేదు. పనులు చేపట్టినా సకాలంలో నిధులు అందకపోవడమే కారణమని తెలుస్తోంది. అలాగే 365 హైవే వెంట ఉన్న బొల్లంపల్లి స్టేజీ నుంచి పర్సాయపల్లి గ్రామం వరకు రోడ్డు బీటీకి ఆర్అండ్‌బీ నుంచి రూ.8.30కోట్లు మంజూరయ్యాయి. కానీ ఈ రోడ్డు పనులు కూడా ప్రారంభం కావడం లేదు. అర్వపల్లి నుంచి కాసర్లపహాడ్ మీదుగా కొమ్మాల వరకు 9కి.మీ రోడ్డు బీటీ రెన్యూవల్‌కు రూ.3కోట్లతో, తిమ్మాపురం నుంచి సంగెం వరకు 13కి.మీ రోడ్డు బీటీ రెన్యూవల్‌కు రూ.6కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు వెళ్లాయి. ఈ రోడ్లకు నిధులు మంజూరు కావాల్సి ఉంది. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి నిధులు మంజూరైన రోడ్ల పనులను వెంటనే ప్రారంభించాలని, ప్రతిపాదనలు వెళ్లిన రోడ్లకు నిధులు మంజూరు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

కొన్నేళ్లుగా ఇబ్బందులు పడుతున్నాం



మా గ్రామ రోడ్డు బీటీ రెన్యూవల్‌కు నిధులు మంజూరై ఏళ్లు కావొస్తున్నా పనులు జరగడం లేదు. ప్రస్తుతం ఉన్న రోడ్డు పూర్తిగా దెబ్బతిని నడిచి వెళ్లలేని విధంగా మారింది. రాత్రయితే ఈ రోడ్డుపై ఎటూ వెళ్లలేం.

\- రామసాని రవి, కొత్తగూడెం

ఐదుసార్లు టెండర్లు పిలిచాం



కొత్తగూడెం రోడ్డు బీటీ రెన్యూవల్‌కు రూ.71లక్షలు మంజూరు కాగా ఐదుసార్లు టెండర్లు పిలిచాం. కాని కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. మళ్లీ టెండర్ పిలుస్తాం. ఆర్అండ్‌బీ నుంచి బొల్లంపల్లి రోడ్డు బీటీకి నిధులు మంజూరయ్యాయి. అర్వపల్లి-కొమ్మాల, తిమ్మాపురం-సంగె రోడ్ల బీటీ రెన్యూవల్‌కు ప్రతిపాదనలు పంపాం.

\- గుర్రం కొండయ్య, పీఆర్ డీఈఈ

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన



తుంగతుర్తిలోని కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ రాజేంద్ర కుమార్

తుంగతుర్తి : కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని ఆర్డీఓ రాజేంద్ర కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎఫ్ఎస్‌సీఎస్ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. అకాల వర్షంతో ధాన్యం తడిసి రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇంకా వర్షాలు పడే అవకాశం ఉందని.. దీనిని దృష్టిలో పెట్టుకొని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు వెంటనే ధాన్యం కాంటలు అయ్యేలా చూడాలని అన్నారు. ఆయన వెంట తహసీల్దార్ రాంప్రసాద్, ఆర్ఐలు రవీందర్ రెడ్డి, మహమ్మద్ అలీ, సీఈఓ వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

రంగుమారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

పెన్‌పహాడ్ : అకాల వర్షాలకు రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు పోకల రాములు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర కోరారు. శనివారం మండల కేంద్రంతో పాటు అన్నారం, మాచారం గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ తుక్కాని మన్మథరెడ్డి, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు వల్దాసు ఉపేందర్, కర్నాటి కిషన్, పోకల వెంకటేశ్వర్లు, చెన్ను రమణారెడ్డి, మీర్ అక్బర్, ఆరూరి శివ, దాసరి వెంకన్న, బొలిశెట్టి భిక్షమయ్య, సత్యం తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా వెంట వెంటనే కొనుగోళ్లు జరపాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కంబాల శ్రీనివాస్ కోరారు. శనివారం తిరుమలగిరి మండలం తొండ గ్రామంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎల్లంల యాదగిరి, మండల కార్యదర్శి శ్రీకాంత్, ఎండీ.ఎక్బాల్, అశోక్, రవి, నారాయణ, మోహన్‌రావు, లక్ష్మయ్య, భిక్షం, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దు

తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలిగించొద్దని తిరుమలగిరి తహసీల్దార్ రమణారెడ్డి కోరారు. శనివారం తిరుమలగిరి, తొండ, వెలిశాల, మామిడాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వాతావరణ పరిస్థితుల వల్ల రైతులు ధాన్యం రాశులపై టార్పాలిన్లు కప్పి ఉంచుకోవాలని సూచించారు. కాంటాలైన బస్తాలను మిల్లులకు వెంట వెంటనే తరలించాలని నిర్వాహకులను ఆదేశించారు.

అర్వపల్లి : అడివెంల, బొల్లంపల్లి, వేల్పుచర్ల తదితర గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం తహసీల్దార్ పెద్దిరెడ్డి యాదగిరిరెడ్డి పరిశీలించారు. అకాల వర్షం పడటంతో రైతులకు నష్టం ఏమైనా జరిగిందాననే విషయమై తెలుసుకున్నారు. రైతులు ధాన్యం తడవకుండా పట్టాలు కప్పుకొని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కొనుగోళ్లలో జాప్యం జరగకుండా చూడాలని నిర్వాహకులను కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చిర్రబోయిన వెంకన్న, పద్మ, రైతులు, వీఆర్ఏలు చింతల వీరయ్య, నలమాద వీరేష్ పాల్గొన్నారు.



అర్వపల్లి : అడివెంలలో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడుతున్న తహసీల్దార్



తిరుమలగిరి : ఐకేపీ కేంద్రంలో తూకాలను పరిశీలిస్తున్న తెలంగాణ రైతు సంఘం ప్రతినిధులు

కొనుగోళ్లు వేగవంతం చేయాలని వినతి



వినతిపత్రం అందిస్తున్న నాయకులు

దురాజ్‌పల్లి : కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని బీజేపీ సూర్యాపేట అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్రలు కోరారు. శనివారం కలెక్టరేట్‌లో ఏఓ శ్రీదేవికి వినతిపత్రం అందించి మాట్లాడారు. రెండు రోజులుగా బీజేపీ జిల్లా నాయకులు సూర్యాపేట నియోజకవర్గంలోని మండలాల్లో కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల ఇబ్బందులను తెలుసుకున్నారని తెలిపారు. తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు కో కన్వీనర్ తుక్కని మన్మథరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు చల్లమల్ల నరసింహ, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు వల్దాసు ఉపేందర్, మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మీర్‌అక్బర్, జిల్లా నాయకులు ఆరూరి శివ, తదితరులు పాల్గొన్నారు.

పశు సంపదను కాపాడాలి

చివ్వెంల : పశు సంపదను కాపాడితేనే పాడి ఉత్పత్తులు పెరుగుతాయని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి బి.శ్రీనివాసరావు అన్నారు. శనివారం ప్రపంచ పశువైద్య దినోత్సవం సందర్భంగా శనివారం మండలంలోని దురాజ్‌పల్లి గ్రామ శివారున ఉన్న ఆలేటి ఆటం వరల్డ్ అనాథాశ్రమంలో గల గోశాలలో టీఎన్‌జీఓస్ సూర్యాపేట యూనియన్ సహకారంతో నాన్ గెజిటెడ్ వెటర్నరీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గోవులకు కావాల్సిన దాణా, కాల్షియం మినరల్ మిక్షర్ అందజేశారు. అనంతరం వైద్యపరీక్షలు చేశారు. అలాగే వికలాంగులు, వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ ఉద్యోగులు వెంకటేశ్వర్‌రావు, శేఖర్, ఆకాష్ వర్మ, శ్రీనాథ్, రమేష్, బాలు, సైదులు, చిరంజీవి, నాగమ్మ, రమణ, ఉపేందర్, కరుణాకర్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజు సమ్మెలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

ఆత్మకూర్ (ఎస్) : తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె శనివారం రెండవ రోజుకు చేరింది. సమ్మెలో మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు ఉమారాణి, పంచాయతీ కార్యదర్శులు అనూష, లింగయ్య, హరిక్రిష్ణ, రవీందర్, రఘురెడ్డి, ఉపేందర్, ఫరీనాబేగం, జరీనాబేగం, జ్యోతి, మంజుల, నాగరాజు, దీప్తి, అనిత పాల్గొన్నారు.

చివ్వెంల : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట జేపీఎస్‌లు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం రెండవ రోజు కొనసాగింది. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొప్పుల బక్కయ్య, అశోక్, మధు, అరవిందు, రజిని, సంతోష్, కవిత పాల్గొన్నారు.

తిరుమలగిరి : జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేయాలని జేపీఎస్‌లు చేస్తున్న సమ్మె శనివారం రెండవ రోజుకు చేరింది. ఈ కార్యక్రమంలో జేపీఎస్‌లు నాగరాజు, సరళ, యాకూబ్‌రెడ్డి, భీంజా, సరిత, రాధిక, కిరణ్, సురేష్, ఉదయ్, బాపులాల్ తదితరులు పాల్గొన్నారు.

నాగారం : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని జేపీఎస్‌ల సంఘం మండల అధ్యక్షుడు కొమ్ము అరుణ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో 2వ రోజు నిరవధిక సమ్మెలో మాట్లాడారు. కార్యక్రమంలో జేపీఎస్‌లు శోభన్, వీరేందర్, భవాని, శ్రీనివాస్, సతీష్, వెంకటేష్, జిందగిరి, సంతోష్, శివ, అంబేద్కర్, గోపి పాల్గొన్నారు.

నూతనకల్ : పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె మండలంలో శనివారం కొనసాగింది.

పెన్‌పహాడ్ : జూనియర్ పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లను సత్వరమే పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన సమ్మె శనివారం రెండో రోజు కొనసాగింది. సమ్మెకు సీఐటీయూ గ్రామ పంచాయతీ వర్కర్లు సంఘీభావం తెలిపారు.

మద్దిరాల : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని కోరుతూ జేపీఎస్‌లు తలపెట్టిన సమ్మె శనివారం రెండోరోజు కొనసాగింది. సమ్మెలో పంచాయతీ కార్యదర్శులు గంట మహేష్, నాతి రమేష్, విజయేందర్, రాజు, మంగ, పుష్ప, తేజశ్రీ, లతిత, ఉమ, తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని జూనియర్ పంచాయతీ అధికారులు అన్నారు. శనివారం మండల కేంద్రంలో రెండో రోజు సమ్మెలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు జగదీష్, వెంకటలక్ష్మి, కృష్ణ, శేఖర్, నవీన్ జ్యోతి, సురేష్, దత్తు, భీమారెడ్డి, నజీర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

అర్వపల్లి : జేపీఎస్, ఓపీఎస్‌ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు నవీన్‌రెడ్డి కోరారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మెలో భాగంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు నారాయణమూర్తి, నెహ్రూనాయక్, రాజశేఖర్‌రెడ్డి, జ్యోతి, మహాలక్ష్మి, ఫర్హాన, కావ్య పాల్గొన్నారు.

సకాలంలో ఐకేపీ కేంద్రాల ఏర్పాటులో విఫలం



కందగట్లలో రైతులతో మాట్లాడుతున్న రమేష్‌రెడ్డి

ఆత్మకూర్ (ఎస్) : సకాలంలో ఐకేపీ కేంద్రాల ఏర్పాటులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని కందగట్ల, మంగళితండా, నెమ్మికల్లు, ఆత్మకూరు గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని, తడిసిన ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిలుముల గోపాల్‌రెడ్డి, షఫీఉల్లా, నేరెళ్ల సోమయ్య, సైదిరెడ్డి, నర్సిరెడ్డి, లింగారెడ్డి, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులు అభివృద్ధి నిరోధకులు

భానుపురి : నిరసనల పేరుతో జనాన్ని రెచ్చగొడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు అభివృద్ధి నిరోధకులని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నల్లగొండలో జరిగిన కార్యక్రమంలో మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిపై పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఉమ్మడి నల్లగొండ అభివృద్ధి ప్రదాతను విమర్శించడం సిగ్గు చేటన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు బండారు రాజా, నల్లపాటి అప్పారావు, గుండపునేని కిరణ్, కుంభం రాజేందర్, అన్నెపర్తి రాజేందర్, రమాకిరణ్, చరణ్, రఫీ, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడొద్దు

సూర్యాపేట క్రైం : అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని డీఎస్పీ నాగభూషణం అన్నారు. శనివారం పట్టణంలోని గొల్ల బజారులో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. వాహనాల పత్రాలను, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో ఉన్న అనుమానిత వ్యక్తుల వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో సీఐ రాజశేఖర్, ఎస్ఐలు శ్రీనివాస్, సైదులు, యాకూబ్, సతీష్, రవీందర్ పాల్గొన్నారు.

ఫ్రీక్వెన్సీ థెరపీతో ఆరోగ్యం

సూర్యాపేట : ఫ్రీక్వెన్సీ థెరపీలో ఆరోగ్యంగా ఉండవచ్చని జూనియర్ ఛాంబర్ నేషనల్ ట్రైనర్ జీవీఎస్ రాజు అన్నారు. శనివారం పట్టణంలో జూనియర్ ఛాంబర్ ఆధ్వర్యంలో ఫ్రీక్వెన్సీ థెరపీపై నిర్వహించిన సదస్సులో ఆయన ప్రసంగించారు. ఫ్రీక్వెన్సీ థెరపీతో ఆరోగ్యం ఏ విధంగా పొందవచ్చునో వివరించారు. ఈ సదస్సులో జూనియర్ ఛాంబర్ అధ్యక్షుడు గుండా సతీష్, కార్యదర్శి రేవతి, కోశాధికారి సిద్ధార్థ్, మాడిశెట్టి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ కొండా సతీష్, గ్రీన్‌క్లబ్ కన్వీనర్ ముప్పారపు నరేందర్, వెంపటి అజయ్‌కుమార్, చికూరి సాయిక్రిష్ణ, అంజన్ ప్రసాద్, బత్తుల దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యాసాగర్‌రావుకు ఘన నివాళులు



అర్వపల్లిలోని ఎంపీడీఓ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ రేణుక, తదితరులు

అర్వపల్లి : సాగునీటి రంగ నిపుణుడు, నీటి పారుదల శాఖ మాజీ ప్రభుత్వ సలహాదారు రామరాజు విద్యాసాగర్‌రావు వర్ధంతిని శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్ నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సీనియర్ అసిస్టెంట్ సీహెచ్.నర్సింహరాజు, సీఓలు బొబ్బిలి సుధీర్‌రెడ్డి, నోముల నవీన్, టీఏలు యాదమ్మ, నాగమణి, సిబ్బంది ఉన్నారు.

జాజిరెడ్డిగూడెంలో..

జాజిరెడ్డిగూడెంలో విద్యాసాగర్‌రావు జ్ఞాపకార్థం నిర్మించిన కళ్యాణమండపంలో ఆయన చిత్రపటానికి గ్రామస్తులు శనివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సుతారపు పిచ్చయ్య, సుతారపు కిష్టయ్య, దాసరి సోమయ్య, కుంభం సత్తయ్య, బింగి కృష్ణమూర్తి ఉన్నారు.

తుంగతుర్తి : తెలంగాణ జల నిపుణుడు ఆర్.విద్యాసాగర్‌రావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. శనివారం ఆర్.విద్యాసాగర్ రావు వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో విద్యాసాగర్‌రావు చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గుండగాని రాములు గౌడ్, దొంగరి శ్రీనివాస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోపగాని రమేష్ గౌడ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గోపగాని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు సహకారం



స్టీల్ బ్యాంక్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్

భానుపురి : పర్యావరణ పరిరక్షణ కోసం గ్రీన్ క్లబ్ ట్రస్టు నిర్వహించే కార్యక్రమాలకు తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు. పట్టణంలో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగా శనివారం ట్రస్టు కార్యాలయం ఆవరణలో కలెక్టర్ ఎస్ వెంకట్రావు చేతుల మీదుగా స్టీల్ బ్యాంక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా స్టీల్ బ్యాంక్‌ను ప్రారంభించుకోవడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ముప్పారపు నరేందర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ తోట కిరణ్, కోశాధికారి ఉప్పల శ్రవణ్, కార్యనిర్వాహక సభ్యులు మీలా మహదేవ్, వనమా వెంకటేశ్వర్లు, మిర్యాల వెంకటేశ్వర్లు, మాడిషెట్టి శ్రీనివాస్, తోనుకునూరి కృష్ణమూర్తి, మంచాల శ్యామ్, మంచాల రవి, వుప్పల రవి, వందనపు శ్రీదేవి, ముప్పారపు విజయలక్ష్మి, తోట అలేఖ్య, నల్లపాటి మమత, యమ రజిని, బంగారు పద్మ, తెడ్ల ఉమా తదితరులు పాల్గొన్నారు.

మేడే ఉత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ



దురాజ్‌పల్లి : పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

దురాజ్‌పల్లి : భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలో మేడే ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య మాట్లాడారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల ఆటో డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి మురళి, వినోద్ రెడ్డి, ఐఎఫ్‌టీయూ జిల్లా కమిటీ సభ్యులు ఒగ్గు వెంకన్న, హరి ప్రసాద్, వీరయ్య, జలగ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు పోరాడాలి

మేడే స్ఫూర్తితో కార్మికుల హక్కుల సాధనకై పోరాడాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా రాంజీ, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు జీవన్, రమేష్, సుధాకర్, పరశురామ్, హుస్సేన్, రాజశేఖర్ పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : ఎన్నోత్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను మోదీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మారుస్తోందని, ఇది కార్మిక వ్యతిరేక చర్య అని ఐఎఫ్‌టీయూ జిల్లా కమిటీ సభ్యుడు సామ నర్సిరెడ్డి అన్నారు. 137వ మేడే ఉత్సవాలను జయప్రదం చేయాలంటూ శనివారం మండల పరిధిలోని పాతసూర్యాపేటలో పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు కునుకుంట్ల లక్ష్మారెడ్డి, బొల్లెపాక రమేష్, ఎర్ర శంభారెడ్డి, చెరుకుపల్లి రవి, మేడబోయిన సైదులు, ఎడవెల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

నూతనకల్ : మేడే వారోత్సవాలను వాడవాడలా ఘనంగా నిర్వహించాలని తెలంగాణ ప్రగతిశీల హమాలీ మిల్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు మూరగుండ్ల మధు కోరారు. శనివారం మండల కేంద్రంలో మేడే ఉత్సవాల పోస్టర్ల ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్, తెలంగాణ ప్రగతి శీల హమాలీ మిల్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు మరికంటి సైదులు, నకిరేకంటి గుర్వయ్య, సంజీవ, రామదాసు, రమేష్, వీరబాబు, రవి పాల్గొన్నారు.

మద్దిరాల : కార్మిక వర్గం తమ హక్కుల కోసం సంఘటితంగా పోరాడాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో మేడే వేడుకలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నాగెల్లి రామనర్సయ్య, మరికంటి ఉపేందర్, నరేష్, నాగెల్లి వెంకన్న, మాతంగి ఉప్పలయ్య, భిక్షం, ఉపేందర్, లాలయ్య, వెంకన్న, సోమయ్య, ఎల్లయ్య, కృష్ణయ్య, అశోక్, లింగమూర్తి పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో 'జయ' విద్యార్థుల ప్రతిభ



రికిత్‌రెడ్డి



వినీల్‌కృష్ణ



ప్రేమ్ సంతోష్



యశ్వంత్



సాయినాథ్



మనస్వి



లక్ష్మీప్రసన్న



ప్రణీత్‌రెడ్డి

సూర్యాపేటటౌన్ : ఐఐటీ జేఈఈ మెయిన్స్ 2023 పరీక్షలో సూర్యాపేటకు చెందిన జయ ఒలింపియాడ్ స్కూల్ పూర్వ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించారు. ఆలిండియా 12, 18, 62, 67, 138, 187, 266, 461, 622 ర్యాంకులతో పాటు దాదాపు 25 మంది విద్యార్థులు ఎన్ఐటీలలో సీటు పొందగలిగారని పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు. ఎస్.రికిత్‌రెడ్డి ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 187వ ర్యాంకుతో పాటు ఈడబ్ల్యూఎస్ కేటగిరిలో 12వ ర్యాంకు, ఎం.వినీల్‌కృష్ణ ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 691వ ర్యాంకు సాధించారు. పీడబ్ల్యూడీ కేటగిరిలో వి.ప్రేమ్ సంతోష్ ఆలిండియా 18వ ర్యాంకు, ఎస్సీ కేటగిరిలో జి.నిశాంత్ ఆలిండియా 62వ ర్యాంకు, ఎం.సాయినాథ్ 67వ ర్యాంకు, ఎస్టీ కేటగిరిలో ఎం.యశ్వంత్ 138వ ర్యాంకు, ఓబీసీ కేటగిరిలో ఎం.మనస్వి 266, ఈడబ్ల్యూఎస్ కేటగిరిలో ఎం.లక్ష్మీప్రసన్న 461వ ర్యాంకు, ఎం.ప్రణీత్‌రెడ్డి ఆలిండియా 622వ ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, కృషి చేసిన అధ్యాపక బృందాన్ని కరస్పాండెంట్‌తో పాటు డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మలు అభినందించారు.

సంక్షిప్తంగా..

ప్రభుత్వ భూములను పేదలకు పంచాలి

పెన్‌పహాడ్ : మండలంలో కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూములను వెలికి తీసి పేదలకు పంచాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ అన్నారు. శనివారం దూపహాడ్, లింగాల, అనంతారం గ్రామాల్లో ప్రజాపోరు యాత్ర నిర్వహించి మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వ, దేవాదాయ, వక్ఫ్ భూములను పేదలకు పంచాలన్నారు. ప్రజాపోరుయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్, పార్టీ జిల్లా నాయకులు పేర్ల నాగయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య రాంజీ, చంద్రకళ, రేణుక, జయమ్మ పాల్గొన్నారు.

ఉత్తమ సేవా పురస్కారాలు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడేనికి చెందిన సైదుల మల్లిఖార్జున్, దడిపెల్లి వెంకట్‌లు ఉత్తమ సేవా పురస్కారాలను అందుకున్నారు. గ్రామానికి చెందిన దిశ గ్రామీణాభివృద్ధి సేవా సంస్థ చైర్మన్ గొల్లబోయిన అంబేద్కర్ తన తల్లి పుష్పలత జ్ఞాపకార్థం శనివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి స్ఫూర్తి పురస్కారాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మల్లిఖార్జున్, వెంకట్‌లకు ఉత్తమ సేవా పురస్కారాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బండారు రాజు, ప్రొఫెసర్ ఎస్‌బీ సత్యానందం, విజయ్, మందాల భాస్కర్, డాక్టర్ బి.సత్తయ్య పాల్గొన్నారు.

1న ఉచిత కంటి వైద్యశిబిరం

భానుపురి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సూర్యాపేట కార్యాలయంలో మే 1వ తేదీన వరంగల్‌కు చెందిన శరత్ మ్యాక్సీ విజన్ లేజర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు దండా శ్యాంసుందర్‌రెడ్డి, సుదగాని నాగేశ్వర్‌రావు శనివారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించే వైద్య పరీక్షలకు పెన్షనర్లు హెల్త్‌కార్డులను తెచ్చుకోవాలని సూచించారు.